క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో దీపోత్సవం



రామాలయంలో నిర్వహించిన దీపోత్సవంలో భక్తులు

గంపలగూడెం: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గంపలగూడెం రామాలయంలో బుధవారం దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ రకాల రంగులు, పూలతో దత్తాత్రేయ స్వామి చిత్రం చిత్రీకరించి చుట్టూ ప్రమిదలు ఉంచి దీపోత్సవం జరిపారు. ముందుగా మహిళలు ధనుర్మాసం 21వ రోజుకు సంబంధించిన పాసురాల పఠనం గావించారు. స్థానిక భజనమందిరం, పెనుగొలను, ఊటుకూరు రామాలయాలు, నెమలి వేణుగోపాలస్వామి ఆలయాల్లో ధనుర్మాస ప్రత్యేక పూజలు, తిరుప్పావై పఠనం ఘనంగా నిర్వహించారు.

మాదక ద్రవ్యాలను అరికట్టాలి

రెడ్డిగూడెం: మత్తు, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు యువత సహకరించాలని మైలవరం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ గిరిజ పేర్కొన్నారు. మండలంలోని మద్దులపర్వలోని ఏపీ మోడల్ స్కూల్లో మత్తు, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గిరిజ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి భవిష్యత్‌కు పునాది వేసుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం అస్తవ్యస్తమవుతుందన్నారు.

మత సామరస్యానికి ప్రతీక షాబూఖారీ దర్గా



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): షాబూఖారీ దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని షాబూఖారీ మసీదు మత గురువు ఆల్తాఫ్ రజా అన్నారు. కొండపల్లి షాబూఖారీ దర్గాలో గ్రామానికి చెందిన పలువురు అయ్యప్పస్వామి భక్తులు బుధవారం షాబూఖారీ బాబాకు భక్తిశ్రద్ధలతో చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆల్తాఫ్‌రజా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అయ్యప్ప మాలాధారుల దీక్ష ఫలించాలని ఆకాంక్షించారు. అనంతరం అయ్యప్పలను సత్కరించారు. అయ్యప్ప స్వాములు ఆల్తాఫ్ రజాను సన్మానించారు. అయ్యప్పలకు (సద్ది) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు బహూకరణ

ముసునూరు: చెక్కపల్లి దివాణం సెంటర్‌లోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న 95మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన ప్రముఖ దాత, వితరణశీలి దిశ్యంకరావు వెంకట్రావు బుధవారం స్టీల్ ప్లేట్లు గ్లాసులు బహూకరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కందుల పిచ్చయ్య, గ్రామ పెద్దలు గిరిబాబు నాయుడు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



ఇబ్రహీంపట్నం: పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. జికొండూరు మండలం చెవుతూరు జెడ్పీ పాఠశాలలో టెన్త్‌క్లాస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావుతో కలిసి బుధవారం పంపిణీ చేశారు. నాడు–నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా తయారు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. స్టడీ మెటీరియల్ సమకూర్చిన జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, సర్పంచ్ శ్రీదేవి, పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు మంజూరు చేయాలి

ఆగిరిపల్లి: అర్హులైన డ్వాక్రా మహిళలకు స్త్రీ నిధి రుణాలు మంజూరు అయ్యేలా చూడాలని ఏపీఎం బి.రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం వీఓఏలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ వీఓఏలు ప్రతి నెలా రెండుసార్లు వీఓ సమావేశాలు నిర్వహించాలన్నారు. హౌసింగ్ లబ్ధిదారులకు స్త్రీ నిధి ద్వారా రూ.35 వేలు రుణం మంజూరయ్యేలా చూడాలని వీఓఏలకు సూచించారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఉన్నతి ఏపీఎం బాపూజీ, సీసీలు వెంకటరత్నం, లక్ష్మీ, అరుణకుమారి పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

చాట్రాయి: మండలంలో కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విశ్వనాథరావు హెచ్చరించారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా మండలంలో ఏ గ్రామంలోనూ కోడి పందేలు నిర్వహించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ కానుక

తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి



గంపలగూడెంలో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి

గంపలగూడెం: అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వైఎస్సార్ పింఛన్ కానుకలను పంపిణీ చేస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి తెలిపారు. వైఎస్సార్ పింఛన్ల పంపిణీ వారోత్సవాల సందర్భంగా గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలో మంజూరైన 373 నూతన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాటకు కట్టుబడి పనిచేసే ముఖ్యమంత్రిని మరోమారు 2024 ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు వేసి గెలింపిచాల్సిన బాధ్యత ఉందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను దేశానికే ఆదర్శంగా అమలు చేస్తోందన్నారు. జేవీకే, నాడు–నేడు పథకం, రైతు భరోసా కేంద్రాలు, వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా రాష్ట్రంలో మెరుగైన పాలన అందిస్తోందన్నారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కోట శామ్యూల్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు చెన్నకేశవరెడ్డి, నర్సారెడ్డి, ఉమా, కరుణాకరరావు, శ్రీనివాసరెడ్డి, శేషగిరావు, మాజీ ఎంపీపీ దాసు, ఏఎంసీ వైస్ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వరరావు, నాయకులు వీ నరశింహారావు, గోవర్ధన్‌రెడ్డి, బాలు, ఎంపీడీఓ పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

హామీలకు మించి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే రక్షణనిధి



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

విస్సన్నపేట: అర్హతే ప్రామాణికంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇచ్చిన హామీలకు మించి ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వంలో కమిటీలు చెప్పినవారికే పథకాలు అమలు చేసేవారని నేడు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పింఛను రూ.2,750కు పెంచడంతో పాటు నూతనంగా మండలంలో 276 మందికి పింఛన్లు కొత్తగా మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ, జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు సిరసాని ప్రకాష్, శివబాజీ, పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న శీలం నాగనర్సిరెడ్డి

తిరువూరు:మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం కొత్తగా మంజూరైన సామాజిక పింఛన్లను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. మునుకుళ్లలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెదురు గోపిరెడ్డి, సర్పంచ్ సిరికొండ కుమారి, మల్లేలలో పీఏసీఎస్ చైర్మన్ కలకొండ రవికుమార్, సర్పంచ్ వంగూరి మరియమ్మ, రోలుపడిలో సర్పంచ్ ముండ్లపాటి కాంతమ్మ, పీఏసీఎస్ చైర్మన్ బండి రవికుమార్, పెద్దవరంలో సర్పంచ్ అప్పారావు, తిరువూరు 9వ వార్డులో కౌన్సిలర్ మూడు దుర్గారావు లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలు, నగదు అందజేశారు.

1,108 నూతన పింఛన్ల మంజూరు

నూజివీడు: నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, పట్టణానికి కలిపి మొత్తం 1,108 పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో లబ్ధిదారులందరికీ ప్రతినెలా రూ.2750 నగదును అందుకోనున్నారు. ఇప్పటి వరకు 41,201 పింఛన్లు ఉండగా, పెరిగిన పింఛన్లతో కలిపి నియోజకవర్గంలో మొత్తం పింఛన్లు 42,309 చేరాయి. నూజివీడులో పాత పింఛన్లు 5,099 ఉండగా, నూతనంగా 203 పింఛన్లు మంజూరయ్యాయి. నూజివీడు మండలంలో 10,365 పాతవి. కాగా కొత్తవి 280, ఆగిరిపల్లి మండలంలో పాత పింఛన్లు 9,630 ఉండగా, కొత్తవి 240, ముసునూరు మండలంలో పాతవి 7,753 ఉండగా, కొత్తవి 163, చాట్రాయి మండలంలో పాత పింఛన్లు 8,354 ఉండగా, కొత్తవి 222 మంజూరయ్యాయి.

కొత్తగా 250 మందికి పింఛన్లు

మైలవరం: మండలంలో గతంలో 9,518 మందికి పెన్షన్‌లు అందజేస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో కొత్తగా 250 మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు ఎంపీడీఓ లక్ష్మీకుమారి బుధవారం తెలిపారు. ఇప్పటి వరకు 99 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

నేడు నూతన పెన్షన్ల పంపిణీ

చాట్రాయి: కొత్తగా మంజూరైన పెన్షన్లను ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర కో–ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: నూతన పింఛన్‌దారులకు పింఛన్ కానుకల పంపిణీ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మూల్పూరి నాగవల్లేశ్వరరావు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్‌తో కలిసి బుధవారం వివరాలు వెల్లడించారు. ముసునూరు హైస్కూల్ ప్రాంగణంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ జి.రాణి అధ్యక్షతన నూతనంగా మంజూరైన 163 మంది పింఛన్‌దారులకు జరుగనున్న పింఛన్ పంపిణీ సంబరాల్లో నూజివీడు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు.

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం



క్రికెట్ టోర్నమెంట్ విజేతకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటప్రతాప్ అప్పారావు

నూజివీడు: క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని బోర్వంచలో కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న బీపీఎల్ క్రికెట్ పోటీల ఫైనల్స్ పోటీ బుధవారం ముగిసింది. ఈ పోటీల్లో విన్నర్‌గా నూజివీడు రామాయమ్మరావుపేట జట్టు నిలవగా, రన్నర్‌గా బోర్వంచ జట్టు నిలిచింది. ప్రథమస్థానంలో నిలిచిన జట్టుకు రూ.20వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేలు నగదు బహుమతులను అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా క్లబ్‌లను సైతం ఏర్పాటు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంటం ఉదయరాజు, బేతస్థ ఇంటిగ్రేటెడ్ స్కూల్ చైర్మన్ బండి మెల్లోడి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సలీం, నిర్వాహకులు సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ షాజీ, మహమ్మద్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

8న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

నూజివీడు: త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాలను ఈ నెల 8న నూజివీడులోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు శ్రీ సత్య కూచిపూడి, జానపద నృత్య అకాడమీ చైర్మన్ వేంపాటి మోహన్‌రావు బుధవారం తెలిపారు. సంస్థ 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలు సంగీత, నాట్య నివేదన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 నుంచి రాత్రి 10 గంటల వరకు సంగీత నాట్య నివేదన నిర్వహిస్తున్నామని, ఇందులో పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ మృదంగ విద్వాంసులు దండమూడి సుమతి రామ్మోహన్, ప్రపంచ ప్రఖ్యాత నృత్య దర్శకులు, నంది అవార్డు గ్రహీత డాక్టర్ కేవీ సత్యనారాయణ ఈ కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షుడు తోటకూర ప్రసాద్, నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట అప్పారావు, పురపాలక సంఘం చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, పురపాలక సంఘం కో ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ పాల్గొంటారని తెలిపారు.

సక్రమంగా పనిచేయకపోతే బాధ్యత వహించాలి

డ్వామా పీడీ సునీత



మాట్లాడుతున్న పీడీ సునీత

గంపలగూడెం: ఉపాధి హామీ పథకంలో పనిచేసే సిబ్బంది, ఎఫ్ఏలు సక్రమంగా పనిచేయకపోతే బాధ్యత వహించాల్సి వస్తుందని డ్వామా పీడీ డీపీఓజే సునీత హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం రాత్రి ఎన్ఆర్ఈజీఎస్ ప్రజా ప్రజావేదిక ముగింపు కార్యక్రమంలో ఆమె సిబ్బంది, ఎఫ్ఏలకు పలు సూచనలు చేశారు. ప్రతి కూలీకి సంబంధించిన ఆధార్ అథెంటికేషన్, అప్డేషన్ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ విషయం ఊటుకూరు, పెనుగొలను, తునికిపాడు ఎఫ్ఏలు తమ నిర్లక్ష్యాన్ని వీడాలని హెచ్చ రించారు. పని ప్రదేశం నుంచి కూలీల హాజరు రోజూ రెండు పూటలా ఎన్ఎన్ఎంఎస్ యాప్లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. తిరువూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గంపలగూడెం మండలం చెందిన ఎఫ్ఏలు అడిగిన సమాచారం సకాలంలో ఇవ్వకపోవడంతో ఉన్నతాధికారులు వద్ద ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఏపీడీ మున్ని తెలిపారు. విజిలెన్స్ డీఓ విజయలక్ష్మి, ఎస్ఆర్పీ నాగరాజు, ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి, ఏపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

తిరువూరు: అంధులలిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి కార్యక్రమాన్ని తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నగరపంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి ముఖ్య అతిథిగా విచ్చేశారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వికలాంగుల సంక్షేమ సంఘ జిల్లా కార్యదర్శి తీగెల ఆంజనేయులు, నియోజకవర్గ కన్వీనర్ దారా కృష్ణ పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

ఎ.కొండూరు: పంటలు సాగు చేస్తున్న రైతులందరూ నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి టిప్పు సుల్తాన్ పేర్కొన్నారు. ఎ.కొండూరులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నేటి వరకు సుమారు 1,000 ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో రైతు భరసా కేంద్రాల వద్ద పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకెళ్లి పంట నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. తప్పనిసరిగా పంట నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలిపారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రెడ్డిగూడెం: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి పేర్కొన్నారు. నాగులూరు ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి. అనిల్‌కుమార్, జి. అనుగ్రహప్రసాద్, శ్రీనివాసరావు, ప్రేమ్‌కుమార్, ఏడుకొండలు, నాగరాజు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ముసునూరు: బలివేలోని చారిత్రక ప్రసిద్ధ బలేరామలింగేశ్వరస్వామి దేవస్థాన నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు జిల్లా దేవదాయ శాఖాధికారి కార్యాలయం నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఈఓ టి.విశ్వేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు బలివే దేవస్థాన కార్యాలయ పనివేళల్లో దరఖాస్తు పత్రాలను పొంది, ఈ నెల 20వ తేదీలోగా జిల్లా దేవదాయ శాఖాధికారికి దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి

విస్సన్నపేట: ఎరువులు, పురుగుమందుల దుకాణాల డీలర్లు లైసెన్సు నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో లైసెన్స్ రద్దు చేస్తామని ఏఓ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మండలంలో పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాలను బుధవారం ఏఓ తనిఖీ చేశారు. ఏఓ మాట్లాడుతూ ఎరువులు స్టాక్, బిల్లు బుక్‌లు, స్టాక్ రిజిస్టర్ పరిశీలించడంతో పాటు పురుగు మందుల శాంపుల్స్‌ను పురుగుమందులను పరీక్షా కేంద్రానికి పంపించామని తెలిపారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

ఆగిరిపల్లి: మండలంలోని కనసానపల్లిలో ఈ నెల 5వ తేదీన సాయంత్రం నాలుగు గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి మచ్చా హరిబాబు బుధవారం తెలిపారు. ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

చాట్రాయి: మండలంలోని సి గుడిపాడు హైస్కూల్లోని 10వ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్టడీమెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్ శోభాలత, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వీరకోటి పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన డ్రెయిన్ల నిర్మాణం



గోపవరంలో బాగుచేసిన అనంతరం రహదారి

ముసునూరు: రహదారికిరు వైపులా డ్రెయినేజీలు లేక వర్షం నీరు ఎక్కడిక్కడ నిలిచి బురదమయం కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సర్పంచ్ చొరవ చూపి, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడంతో ఆ రహదారికి మోక్షం కలిగింది. గోపవరం ముస్లిం ఏరియాలోని పీర్ల పంజా రహదారికి ఇరువైపులా డ్రెయినేజీలు లేకపోవడంతో వర్షాల ధాటికి రహదారి ఛిద్రమవడంతో ఆవీధి ప్రజలు సర్పంచ్ కంచర్ల వాణికి ఈ విషయం తెలియజేయగా ఆమె స్పందించారు. మంగళవారం ఆమె అక్కడకు చేరుకుని, రోడ్డు పరిశీలించి, గ్రామస్తులతో చర్చించారు. బుధవారం ఉదయమే జేసీబీని రప్పించి యుద్ధ ప్రాతిపదికన కచ్చా డ్రెయినేజీలు తవ్వించి, రహదారికి సైతం మరమ్మతులు చేయించారు. ఉప సర్పంచ్ లక్ష్మయ్య, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు అండగా సీఎం వైఎస్ జగన్

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: అవ్వాతాతలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు పట్టణం, మండలంలో నూతనంగా మంజూరైన 483 పింఛన్లను బుధవారం ఎమ్మెల్యే ప్రతాప్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. పింఛన్లను మూడు వేల వరకు పెంచుకుంటూ వెళ్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ ప్రకారం ప్రస్తుతం రూ.2,750కు పెంచి ఇస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ కావాలంటే అర్హత ఉండి కూడా చెప్పులరిగేలా జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీలు, కులాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎవరి సిఫార్సు లేకుండానే పింఛన్లను మంజూరు చేస్తున్నామన్నారు. నేడు మాత్రం వలంటీర్లు ప్రతి లబ్ధిదారుడి ఇంటి వద్దకు వేకువజామునే వెళ్లి పింఛన్ల నగదును అందజేస్తున్నారన్నారు. చంద్రబాబును నమ్మితే ఈ సంక్షేమ పథకాలేవీ ఉండబోవన్నారు. ఆయన మాటలు ప్రజలెవరూ నమ్మొద్దన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ ప్రజలు వైఎస్సార్ సీపీ మద్దతు ఇవ్వాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, ఎంపీపీ ఆరేపల్లి శిరీష, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, సీనియర్ నాయకులు గుడిమళ్ల రామస్వామి ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, ఎంపీడీఓ ఎంపీఎస్ సుందరి, డీఎల్‌డీఓ వెంకటరత్నం, ఏపీఎం దయాల రాజశేఖర్, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ కలగర వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు అక్కినేని శ్రీవాణి, డి స్వర్ణలత పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పింఛన్ల పంపిణీ

ఆగిరిపల్లి: కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. స్థానిక నూజివీడు రోడ్డులోని పొన్నం విజయ కల్యాణ మండపంలో పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ఎమ్మెల్యే బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామీలను సైతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. గతంలో పింఛన్ మంజూరు కావాలంటే పింఛన్ తీసుకుంటున్న వారిలో ఎవరో ఒకరు మరణిస్తే ఆస్థానంలో కొత్త పింఛన్ ఇచ్చే వారని, నేడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క అర్హునికీ పెన్షన్‌ను మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం 240 మందికి నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి మచ్చా హరిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుహాసిని, పార్టీ నాయకులు ఇస్సాక్, వైస్ ఎంపీపీలు సాంబశివరావు, రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



నూజివీడులో నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటప్రతాప్ అప్పారావు

అంధులపాలిట దేవుడు లూయిస్ బ్రెయిలీ



ముసునూరులో కేక్ కట్ చేస్తున్న హెచ్‌ఎం హన్నామణి

ముసునూరు: ప్రపంచంలోని అంధులందరికీ జ్ఞాన కవాటాలను ప్రసాదించి, వారికి నిజమైన దేవుడుగా లూయిస్ బ్రెయిలీ చరిత్రలో నిలిచారని హెచ్.ఎం హన్నామణి అన్నారు. బ్రెయిలీ లిపి సృష్టికర్త, అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని బుధవారం మెయిన్ ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో ఆమె కేక్ కట్ చేశారు. దివ్యాంగ బాలలకు పాటలు, డ్యాన్స్‌లు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఐదుగురు దివ్యాంగ బాలలకు ఫిజియో అభ్యసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ జి. ప్రశాంతి, ఐఈఆర్ టీచర్లు డి.ఎం.వి.లక్ష్మీనారాయణరావు, జె. నాగమల్లేశ్వరి, దివ్యాంగ బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవ్వాతాతల కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్నాం



కాంతమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రాజు

భవానీపురం(విజయవాడపశ్చిమ): పింఛన్ అందుకుంటున్న అవ్వాతాతల కళ్లల్లో కనబడుతున్న ఎనలేని ఆనందాన్ని చూస్తుంటే వారికి సేవ చేసే అదృష్టాన్ని కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞులమై ఉంటామని వలంటీర్లు పేర్కొన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు వారోత్సవాల్లో భాగంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి పంచాయితీ పరిధిలోని ఐదో నంబర్ గ్రామ సచివాలయం వలంటీర్ టీఎల్ రాజు బుధవారం కొల్లి శాంతమ్మకు వృద్ధాప్య పింఛన్, మడగాల లక్ష్మికి వితంతు పింఛన్ అందజేశారు. కొత్తగా మంజూరైన పింఛన్లు అందుకుంటున్నవారు సీఎం జగన్‌బాబు పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశీర్వదిస్తున్నారని వలంటీర్ రాజు పేర్కొన్నారు. గొల్లపూడి 9, 10 సెగ్మెంట్ల ఎంపీటీసీ సభ్యులు కొరగంజి సత్యనారాయణ, షేక్ సైదాబీ వలీ పర్యవేక్షణలో సచివాలయం కన్వీనర్లు ఉప్పు దుర్గారావు, పఠాన్ నాగులు, జాన్‌బీ ద్వారా ఈ పింఛన్ల పంపిణీ జరిగింది.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం కొత్తనాగులూరు జెడ్పీ హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన విద్యను ప్రైవేటు పాఠశాలల దీటుగా అందిస్తూ, ఇంగ్లిష్ మీడియంతో పాటు, నాడు–నేడు గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పాఠశాలల రూపురేఖలు మార్చిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. నాడు–నేడు కింద స్కూలు అభివృద్ధికి రూ. 1.05కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామినేని వీరస్వామి నాయుడు, కలకొండ రామారావు, సర్పంచ్ ముదగన నాగబాబు, కలకొండ ప్రసాద్, వైస్ సర్పంచ్ వీరయ్య, సచివాలయ కన్వీనర్ కొండలరావు, స్కూలు కమిటీ చైర్మన్ జమలయ్య, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.